క్లుప్తంగా

రాయలకు రూ.50 వేల విరాళం

కూసుమంచి: టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు గురువారం పాలేరు అసెంబ్లీ స్థానానికి దరఖాస్తు చేసేందుకు హైదరాబాద్ వెళ్లనుండగా ఆయన దరఖాస్తు రుసుం కోసం మండలంలోని గురువాయిగూడెం గ్రామానికి చెందిన నిమ్మల సుధాకర్ రూ.50వేలు విరాళంగా అందజేసి రాయలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగిరెడ్డి రమేష్‌రెడ్డి, మంకెన వాసు పాల్గొన్నారు.

కంప్యూటర్ల వితరణ


కంప్యూటర్లను ప్రారంభిస్తున్న ఏజీఎం ప్రసాద్

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్‌ఆర్) కింద మహేష్ బ్యాంక్ అందజేసిన ఐదు కంప్యూటర్లను ఏజీఎం ప్రసాద్ బుధవారం కళాశాలకు వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎస్‌ఆర్ కింద తమ వంతుగా సహాయం అందచేస్తున్నామన్నారు. అనంతరం ఏజీఎంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్, ఖమ్మం మహేష్ బ్యాంక్ సిబ్బంది గణేష్ శర్మ, అధ్యాపకులు శంకర్, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ కళాశాలలో ఒకేషనల్ బిల్డింగ్‌ను తక్షణమే నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యాన బుధవారం కళాశాల ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడుమస్తాన్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు అవుతున్నా విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు సాగర్, సంపత్, వంశీసాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఏఎస్‌ఆర్ శాంతినగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, సిబ్బందిని పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యాన బుధవారం కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులైన కార్పొరేటర్లు కమర్తపు మురళి, కర్నాటి కృష్ణ, ఎస్‌కె.మగ్బుల్, పల్ల రోజ్ లీనా తదితరులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎస్‌ఆర్ కళాశాలలో సుమారు 800 మంది విద్యార్థులు చదువుతుండగా.. ఈ ఏడాది పూర్తిస్థాయిలో సీట్లు భర్తీ కావటం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు భోగ గిరి, అబ్దుల్ ఖలీల్, వంజాకు లక్ష్మీనారాయణ, పిల్లి విజయ్‌పాల్, శనగపాటి మురళీకృష్ణ, చంద్రశేఖర్, ఆవుల శ్రీనివాస్, ఎండీ.గౌస్ పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులు ఇవ్వాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యాన బుధవారం ఆర్డీఓ జి.గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ సలాం మాట్లాడాక వెంటనే కొత్త రేషన్ కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ సిటీ అసిస్టెంట్ సెక్రటరీ నూనె శశిధర్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.సైదా, చాన, వి.రమణ, దుర్గ, రాజు,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నూతన సీటీఓలకు అభినందనలు

ఖమ్మంగాంధీచౌక్: వాణిజ్య పన్నుల శాఖలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీటీఓ(కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్స్)లను టీఎన్జీవోస్ అనుబంధ వాణిజ్య పన్నుల శాఖ ఫోరం ప్రతినిధుల ఆధ్వర్యాన సేల్స్ ట్యాక్స్ ఉద్యోగులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఖమ్మం సీటీఓ-1 ఎస్ భాస్కర్, సీటీఓ-2 ధనలక్ష్మి నాయక్, సీటీఓ-3 సీహెచ్.మాలతిలను ఉద్యోగులు కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఏసీటీఓలు, ఉద్యోగులు సుబ్బారావు, టంగుటూరి శ్రీను, రవీందర్, విజయ, రత్నారాణి, నాగ, మురళి, శ్రీరాం, దుర్గారావు, అవినాష్, శ్రీను, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

కూసుమంచి: మండలంలోని చేగొమ్మ గ్రామానికి చెందిన కణితి సక్కుభాయమ్మ, చిర్రా గాంధీ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా.. ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి బుధవారం వారిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మల్లీడు వెంకటేశ్వర్లు, ఊడుగు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

చంద్రుడిపై భారతీయం..!



ఉత్కంఠ రేకెత్తించిన చంద్రయాన్-3 ప్రయోగం

- విజయవంతంపై జిల్లాలో హర్షాతిరేకాలు
- ఆసక్తిగా తిలకించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు
- శాస్త్రవేత్తలుగా ఎదగాలనే ఆకాంక్ష విద్యార్థుల్లో పెంపొందిన వైనం


విజయ చిహ్నం చూపిస్తున్న శాంతినగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: చంద్రయాన్-3 విజయవంతం కావటం పట్ల జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. చంద్రుడిపై విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా అడుగిడుతున్న సమయాన దేశఖ్యాతి ప్రపంచమంతా వ్యాప్తి చెందేలా కృషి చేసిన ఇస్రో శాస్త్రవేత్తల కృషిని జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందిస్తున్నారు. విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై అడుగిడే సందర్భాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఉత్కంఠగా ఆసక్తిగా తిలకించా రు. భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలనే ఆకాంక్ష పెంపొందించేందుకు ఈ సదావకాశం ఎంతగానో తోడ్పడిందనే చెప్పవచ్చు. చంద్రుని ఉపరితలంపై వాతావరణ పరిస్థితి, నీరు, ఖనిజ లవణాలు తదితర అంశాలు పరిశీలనకు విక్రమ్ ల్యాండర్ నుంచి విడిపోయే రోవర్ అక్కడి దృశ్యాలు పంపించటం వల్ల పూర్తి అధ్యయనం అయ్యే అవకాశం ఉంది. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులు చంద్రయాన్-3ని ఆసక్తిగా తిలకించగా.. కొద్దిమంది విద్యార్థులు ఇళ్ల వద్ద నుంచి తిలకించారు. చంద్రయాన్-2 నుంచి అనుభవాలను నేర్చుకొని 3ను విజయవంతంగా ప్రయోగించటంతో జిల్లాలోని భావిశాస్త్రవేత్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రయోగాత్మకమైన కార్యక్రమాలు చేపట్టిన సమయాన ఇప్పటి వరకు రష్యా, అమెరికాలు ఉత్తర ధ్రువం వైపు దిగగా... మొట్టమొదటి సారిగా దక్షిణ ధ్రువంపై దేశానికి చెందిన చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ అడుగుపెట్టింది. ఈ దృశ్యాన్ని తిలకించిన విద్యార్థులు చంద్రయాన్-3 ప్రయోగంపై వారి అభిప్రాయాలు 'సాక్షి'తో ఇలా పంచుకున్నారు.

శాంతినగర్ పాఠశాల ఆధ్వర్యాన ర్యాలీ..

చంద్రయాన్-3 విజయవంతం కావాలని కోరుతూ నగరంలోని శాంతినగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో ఇస్రో ఆధ్వర్యాన విద్యార్థులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సీహెచ్.కృష్ణకుమారి, సైన్స్ ఉపాధ్యాయులు డాన్ బాస్కో, రాము, సత్యం తదితరులు పాల్గొన్నారు.

చాలా ఆనందంగా ఉంది..



నాకు మొదటి నుంచి సైన్స్ సబ్జెక్ట్ అంటే ఇష్టం. నేను కష్టపడి చదువుకొని ఇస్రోలో ఉద్యోగం సంపాదించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాను. అప్పుడు ఇలాంటి ప్రయోగాల్లో భాగస్వామ్యం అయ్యే అవకాశం ఉంటుంది. చంద్రయాన్-3 చంద్రునిమీద ల్యాండ్ అయ్యే సన్నివేశం చూడటం ఆనందంగా ఉంది.

– సిరివల్లి, 8వ తరగతి, రిక్కాబజార్ ఉన్నత పాఠశాల

కొత్త విషయాలు తెలుసుకున్నా..



చంద్రయాన్-3పై మాకు అవగాహన కల్పించటం ద్వారా కొత్త విషయాలు తెలుసుకున్నాను. చంద్రయాన్-3 వీక్షించే సమయాన వచ్చిన సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకున్నాను. గతంలో అనేక సందేహాలు ఉండగా.. అలాంటి వాటిపై మాకు పాఠశాలలోనే అవగాహన కల్పించటం సంతోషంగా ఉంది.

– వి.రాజేంద్ర, 9వ తరగతి, రిక్కాబజార్ ఉన్నత పాఠశాల

టీవీలో ప్రత్యక్షంగా చూశాం..



చంద్రునిపై విక్రమ్ ల్యాండర్ నుంచి రోవర్ చంద్రునిపై విజయవంతంగా దిగడాన్ని మేము టీవీలో ప్రత్యక్షంగా చూశాం. మా పాఠశాలలో ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ద్వారా చూసే అవకాశం కల్పించటం సంతోషాన్ని ఇచ్చింది. మాకు పరిశోధనలు, సాంకేతిక రంగాల్లో కూడా మేం పాలుపంచుకోవాలనే ఆలోచన కలిగింది.

– బి.నందిని, పదో తరగతి, నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల

కొత్త ఆలోచనలకు పునాది..



చంద్రయాన్-3ని టీవీల ద్వారా చూడటం ద్వారా కొత్తగా మేం కూడా ఏదో ఒకటి చేయాలనే ఆలోచన కలిగింది. పాఠశాలలో ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ద్వారా మాకు చంద్రయాన్-3 విజయవంతాన్ని తిలకించాం. భావిశాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు ఇదొక పునాదిలా అనిపించింది.

– కె.భార్గవ్, 10వ తరగతి, నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల

గర్వంగా ఎదురుచూశాం..



చంద్రయాన్ 3 స్పాట్ ల్యాండింగ్ కోసం ప్రతి భారతీయుడు ఉత్సాహంగా, గర్వంగా ఎదురుచూశారు. చంద్రుని రహస్యాలను వెలికి తీసేందుకు భారతదేశ ధృడ సంకల్పాన్ని ఇది చూపిస్తుంది. చంద్రయాన్-3 విజయవంతంతో ప్రపంచంలో భారతదేశ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

– వేదాంతి, 10వ తరగతి, ప్రభుత్వ ఎన్నెస్పీ కాలనీ స్కూల్

సరికొత్త చరిత్ర సృష్టించింది..



చంద్రుడిపై దక్షిణ ధ్రువ స్పాట్ ల్యాండింగ్‌తో భారతదేశం సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు అమెరికా, రష్యా, చైనాలు మాత్రమే చంద్రుడి ఉపరితలంపై విజయవంతంగా స్పాట్ ల్యాండింగ్ చేశాయి. చంద్రయాన్-3 దక్షిణ ధ్రువం వద్ద దిగడం ఆనందాన్ని కలిగించింది.

– సాయిభరత్, 10వ తరగతి, ప్రభుత్వ ఎన్నెస్పీ కాలనీ హైస్కూల్

ఆరు నెలల్లో ఇచ్చే లైసెన్సులు ఒక్క నెలలోనే..

ఎల్‌ఎల్‌ఆర్ లైసెన్స్ పంపిణీలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్: దాదాపు ఆరునెలల పాటు ఇచ్చే లైసెన్సులను పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యాన కేవలం ఒక్క నెలలోనే నాలుగు వేలకు పైగా ఎల్‌ఎల్‌ఆర్ లైసెన్సులు ఇవ్వగలిగామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ ప్రక్రియలో భాగంగా బుధవారం మంత్రి పువ్వాడ పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రూ.50 లక్షలతో దాదాపు 10 వేల మందికి ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఎల్‌ఎల్‌ఆర్ లైసెన్స్ మేళాలో ఇప్పటివరకు 4,640 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, డీటీఓ తోట కిషన్‌రావు, జిల్లా ఆర్టీఓ మెంబర్ వల్లభనేని రామారావు, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, బత్తుల మురళి, కొల్లు పద్మ, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు హెల్త్‌కార్డులు..

దేశంలో ఎక్కడా లేని విధంగా న్యాయవాదుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి సీఎం కేసీఆర్ వారికి అండగా నిలిచారని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో న్యాయవాదులకు హెల్త్ కార్డులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణకు అడ్వకేట్ ఫండ్ కింద రూ.100 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పోట్ల శ్రీకాంత్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, బీఆర్‌ఎస్ లీగల్‌సెల్ న్యాయవాదులు బిచ్చాల తిరుమలరావు, బెల్లం ప్రతాప్, కొత్త వెంకటేశ్వరరావు, మేకల సుగుణారావు, మామిడి హనుమంతరావు, గుప్త, ప్రవీణ్, పసుపులేటి శ్రీనివాస్, సింగం జనార్దన్, ఎక్కిరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


న్యాయవాదులకు హెల్త్‌కార్డులు అందజేస్తున్న మంత్రి

విద్యార్థులకు అభినందన..

నగరంలోని 46 డివిజన్‌కు చెందిన మిడిదొడ్డి మనీషా ఓపెన్ కేటగిరీలో ఎస్సైగా, ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన జగదీష్, ఊటుకూరి సాయిలను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గారు శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, బొల్లెపల్లి విజయ్, దేవర వెంకన్న, జట్ల కృష్ణయ్య, శనగరం ఉప్పలయ్య, మిడిదొడ్డి రాజయ్య, బాలకృష్ణ, కుమార్, నరసయ్య తదితరులు ఉన్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు..

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన చంద్రయాన్-3ని విజయవంతం చేసిన శాస్త్రవేత్తల బృందానికి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అభినందనలు తెలిపారు. చంద్రుడి దక్షిణధ్రువంపై అడుగు పెట్టిన తొలి దేశంగా రికార్డు సృష్టించిందని మంత్రి ట్విట్టర్ వేదికగా కొనియాడారు. ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజలు వేర్వేరు ప్రకటనల్లో చంద్రయాన్-3 విజయవంతం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

మంత్రిని కలిసిన ఆర్డీఓ..

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం ఆర్డీఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జి.గణేష్ బుధవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు.


జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: ఈ నెల 27న ఖమ్మంలో జరిగే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని గోవా రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే ప్రేమేంద్ర సేత్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ కోరారు. బుధవారం ఎస్‌ఆర్‌అండ్ బీజీఎన్‌ఆర్ కళాశాల ప్రాంగణంలో సభ ఏర్పాట్లను పరిశీలించి భూమి పూజ చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, వేల్పుల సుధాకర్, జిల్లా నాయకుడు డాక్టర్ శీలం పాపారావు, మన్‌కీ బాత్ రాష్ట్ర కోఆర్డినేటర్ గెంటెల విద్యాసాగర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొడ్డా అరుణతో పాటు అంజయ్య, వీరుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను..


ఖమ్మం మామిళ్లగూడెం: భవన నిర్మాణ కార్మిక సమస్యలపై ఈనెల 29న నిర్వహించే చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు షేక్ సుభాన్ కోరారు. బుధవారం దీనికి సంబంధించిన పోస్టర్లను ఖమ్మంలో ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మోటార్, హమాలి రంగాలకు తక్షణమే సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. బయోమెట్రిక్ విధానాన్ని రద్దుచేసి, పాత పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోడా నాగేశ్వరావు, పటేల్, మోహన్‌రావు, సందీప్, ఉపేందర్, రామ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సస్పెండ్ కాదు.. డిస్మిస్ చేయాలి


రాస్తారోకో నిర్వహిస్తున్న ప్రజాపంథా నాయకులు

నేలకొండపల్లి: గిరిజన మహిళపై దాడి చేసిన ఎల్‌బీ నగర్ పోలీసులను డిస్మిస్ చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సీవై.పుల్లయ్య డిమాండ్ చేశారు. పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విచారణ పేరుతో థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను సస్పెండ్ చేయకుండా డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిర్రా భిక్షం, దామాల రామదాసు, రాములు, గుడెల్లి లక్ష్మి, రాణి పాల్గొన్నారు.

రైతాంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు


సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేష్

నేలకొండపల్లి: రైతాంగం పట్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని రావెళ్ల భవన్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలేరు పాత కాల్వ ఆయకట్టు కింద పండించే పంటలకు సరిపడా నీరు సరఫరా చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలన్నారు. రుణమాఫీ జమ చేయకుండా రైతులకు నేరుగా అందించాలని డిమాండ్ చేశారు. బీసీబంధు పేరుతో బీఆర్‌ఎస్ నాయకుల సూచనల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని అన్నారు. ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా గృహలక్ష్మి పథకం లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.వీ.రెడ్డి, ఏటుకూరి రామారావు, మందడపు మురళీ, బెల్లం లక్ష్మి, దుగ్గి వెంకటేశ్వర్లు, సిరికొండ ఉమమాహేశ్వరి, పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎడ్ల తిరపరావు, శీలం అప్పారావు, పెద్దిరాజు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


ఇస్రో ఆకారంలో కూర్చున్న శాంతినగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు


ఖమ్మంసహకారనగర్: నయాబజార్ హైస్కూల్‌లో చంద్రయాన్-3ని వీక్షిస్తున్న విద్యార్థులు

చంద్రయాన్ సక్సెస్ సంబరాలు..

ఖమ్మంరూరల్/నేలకొండపల్లి/కూసుమంచి/తిరుమలాయపాలెం/ ఖమ్మంఅర్బన్/ ఖమ్మంసహకారనగర్ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగాన్ని బుధవారం మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు వీక్షించారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన టీవీలు, ప్రొజెక్టర్లతో తిలకించగా.. విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై అడుగు పెట్టడంతో విద్యార్థులతో పాటు ఇళ్లలో వీక్షించే యువకులు ఒక్కసారిగా కేరింతలు కొడుతూ సంబరాలు చేశారు. అనంతరం జాబిల్లిపై ల్యాండింగ్ చేసిన ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్తలు, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.


తిరుమలాయపాలెం: కేజీబీవీలో వీక్షిస్తున్న విద్యార్థినులు


ఖమ్మం సహకారనగర్: రెజొనెన్స్ శ్రీనగర్‌లో విజయ చిహ్నం చూపిస్తున్న విద్యార్థులు


కూసుమంచి: పాలేరులోని జవహర్ నవోదయ పాఠశాలలో వీక్షిస్తున్న విద్యార్థులు


ఖమ్మం సహకారనగర్: త్రివేణిలో విజయోత్సవ వేడుకలు


నేలకొండపల్లి: గురుకుల బాలికల పాఠశాలలో.. వీక్షిస్తున్న విద్యార్థినులు


నేలకొండపల్లి: సంబరాలు చేస్తున్న యువత

నోటిఫికేషన్ రద్దు చేయాల్సిందే..


ఐడీఓసీ ఎదుట నిరసన తెలుపుతున్న ఏఎన్ఎంలు

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాల్సిందేనని, రద్దు చేసేంతవరకు పోరాటాన్ని ఆపబోమని తెలంగాణ రాష్ట్ర రెండో ఏఎన్ఎంల సంఘం(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ స్పష్టం చేశారు. 8వ రోజు సమ్మె సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రెండో ఏఎన్ఎంలు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఖమ్మంలో జరిగిన నిరసనలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సీహెచ్.విజయకుమారితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ.. ఉద్యోగంలో చేరి 20, 25 ఏళ్లు పని చేసినా వట్టి చేతులతో ఇంటికి వెళ్లడం బాధాకరమన్నారు. ప్రభుత్వాలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల గురించి ఆలోచన చేసి 15 ఏళ్ల సేవకుగాను వెంటనే నోటిఫికేషన్ రద్దుచేసి రెండో ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెండో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తమ్మరపు జయమ్మ, శీలం నాగ శేషమ్మ, లలిత కుమారి, అరుణ, నాగమణి, శైలజ, రజిని తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీదే అధికారం

ఖమ్మంరూరల్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఒడిషా రాష్ట్రం బ్రహ్మగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎల్సీ మహపాత్రో అన్నారు. బుధవారం మండలంలోని రెడ్డిపల్లిలో గల ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం రాష్ట్రానికి ఇస్తున్న నిధులు, పథకాల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణను అవినీతి, అక్రమాలకు అడ్డాగా మార్చిన సీఎం కేసీఆర్‌కు రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం, కె.సుదర్శన్, రాంమోహన్ రెడ్డి, విజయారెడ్డి, సాగర్, ఉపేందర్ విశ్వనాథం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్, జిప్‌మర్‌లలో న్యూవిజన్‌కు సీట్లు

ఖమ్మం సహకారనగర్: తమ విద్యార్థులు ఆలిండియా స్థాయిలో ర్యాంక్‌లు సాధించి దేశంలోని ప్రముఖ మెడికల్ కళాశాలలైన ఎయిమ్స్, జిప్‌మర్‌లో మెడికల్ సీట్లు సాధించారని న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్ తెలిపారు. మొదటి విడత కౌన్సిలింగ్‌లో ధనుష్ పాండిచ్చేరిలోని జిప్‌మర్, డి.జతిన్ భువనేశ్వర్‌లోని ఎయిమ్స్ కళాశాల, బి.షర్మిల మంగళగిరిలోని ఎయిమ్స్‌లో సీట్లు సాధించారన్నారు. అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్.కార్తీక్, డైరెక్టర్ గోపిచంద్, ప్రిన్సిపాల్స్ బ్రహ్మచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెంచిన ఫీజులు తగ్గించాలి

ఖమ్మంమయూరిసెంటర్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో పెంచిన ఫీజులు తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి బృందం బుధవారం వీసీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో రెగ్యులర్, బ్యాక్‌లాగ్ సబ్జెక్టులకు వేల రూపాయల ఫీజులు పెంచడం సరికాదని పెంచిన ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యాన ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, గోపి, నాగరాజు, నరేందర్, ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీపీ ఆధ్వర్యాన పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మంమయూరిసెంటర్: ఈనెల 26న భక్తరామదాసు కళాక్షేత్రంలో 'మణిపూర్ మారణకాండ-ఉమ్మడి పౌరస్మృతి' అంశాలపై ప్రత్యామ్నాయ పౌర సమూహం (సీసీపీ) ఆధ్వర్యాన నిర్వహించే సభ పోస్టర్లను బుధవారం జెడ్పీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవిమారుత్, ఐ.వీ.రమణారావు మాట్లాడుతూ.. మణిపూర్‌లో మంటలు చెలరేగి నాలుగు నెలలు దాటిందని, 200 మందికి పైగా చనిపోయారని, వేలాదిమంది ప్రజలు సహాయ శిబిరాల్లో తలదాచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సభలో మత ఉన్మాదానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న కవులు, కళాకారులు, వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భారవి, జక్కంపూడి నాగేశ్వరరావు, శేషగిరిరావు, దేవిరెడ్డి విజయ్, చిర్రా రవి, బండారి రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు పీఎస్‌ఆర్ ట్రస్టు చేయూత


ఆర్థిక సాయం అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

ఖమ్మంఅర్బన్: ఎన్ఐటీ రాయపూర్‌లో సీటు సాధించిన గుగులోత్ లావణ్య, కేయూ క్యాంపస్‌లో ఇంజనీరింగ్ సీటు సాధించిన వల్లపు సిరివెన్నెలకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యాన ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. బుధవారం రఘునాథపాలెం శారద కళాశాల ప్రాంగణంలోని దానవాయిగూడెం బీసీ గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ పరిశ పుల్లయ్య, ఆర్సీ జి.జ్యోతి, ప్రిన్సిపాల్ పంజా మాధవి చేతుల మీదుగా విద్యార్థులకు నగదు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సామాల నర్మద, ఉపాధ్యాయులు నాగమణి, విజయనిర్మల, స్వప్న, సుజాత, రమాదేవి, దివ్య స్పందన, శిరీష, నూర్జహాన్, సుకన్య తదితరులు పాల్గొన్నారు.